క్లుప్తంగా

విజయగణపతికి పూజలు



ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో విజయగణపతిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు



స్వామికి అభిషేకాలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని నాగావళి తీరంలో బాలత్రిపుర కాలభైరవ స్వామి పీఠం ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. గణేష్ గురూజీ ఆధ్వర్యంలో స్వామివారిని చక్కగా అలంకరించారు.

విజేతకు అభినందనలు



విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న కమిషనర్ ఓబులేసు

శ్రీకాకుళం: విద్యార్థులు నూతన పరిశోధనలపై దృష్టిసారించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. మంగళవారం సైన్సు డే సందర్భంగా స్థానిక హడ్కో కాలనీలో ఉన్న మున్సిపాల్ హైస్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని చెప్పారు. ఇటీవల కరాటే పోటీల్లో పతకం అందుకున్న విద్యార్థిని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎచ్చెర్ల క్యాంపస్: పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీడీపీ మద్దతుతో పోటీచేస్తున్న వేపాడ చిరంజీవిరావు తరపున ఆ పార్టీ నాయకులు మంగళవారం ఎచ్చెర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పరిశీలకులు సాలిన ఢిల్లీశ్వరరావు, నాయకులు మెండ రాజారావు, బెండు మల్లేశ్వరరావు, అన్నెపు భువనేశ్వరరావు తదితరులు పట్టభద్రులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో నవగ్రహ మండపం ప్రతిష్ట

ఎల్.ఎన్.పేట: మండలంలోని గార్లపాడు (తాయిమాంబాపురం) పునరవాస కాలనీలో నవగ్రహ మండపం ప్రతిష్ట మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉమా కాశీవిశ్వేశ్వర ఆలయంలో 30 మంది దంపతులతో ప్రతిష్ట మహోత్సవాన్ని 14 మంది వేదపండితులతో నిర్వహించినట్లు సర్పంచ్ తొత్తడి మురళీకృష్ణ తెలిపారు. బుధవారం నిర్వహించనున్న పూజా కార్యక్రమాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ఆమదాలవలస: పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ పూర్తిస్థాయిలో సేవలు అందించాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ ఎం.కిశోర్ సూచించారు. మంగళవారం ఆమదాలవలస పట్టణంలోని పశువైద్యశాల (ఏడీ కార్యాలయం) వద్ద పశువైద్యాధికారులు, సచివాలయ పశుసంవర్ధక శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పథకాలు పాడి రైతులకు అందజేయాలన్నారు. వేసవిలో ప్రబలే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ గ్రామంలో పశువైద్య సిబ్బంది పర్యటించాలన్నారు. వ్యాధుల నివారణకు ముందస్తుగా టీకాలు వేయాలని సూచించారు.

సైన్స్‌తోనే జీవితం

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని పలు విద్యాసంస్థల్లో మంగళవారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజ్ఞాన శాస్త్రం ప్రాధాన్యతను వివరిస్తూనే మానవాలికి సైన్స్‌తో ముడిపడిన సంబంధాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం రూరల్: కల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాజెక్టులతో విద్యార్థులు



శ్రీకాకుళం న్యూకాలనీ: సైన్స్‌డే వేడుకల్లో మాట్లాడుతున్న శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ



శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో సైన్స్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న పాఠశాల ప్రతినిధులు



శ్రీకాకుళం న్యూకాలనీ: న్యూ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ డే విజేతలతో పాఠశాల ప్రతినిధులు



శ్రీకాకుళం న్యూకాలనీ: గీతాంజలి స్కూల్‌లో విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు పరిశీలిస్తున్న స్కూల్ ప్రతినిధులు



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల ప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలో సీవీ రామన్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని జ్యోతిబాపూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో వైజ్ఞానిక ప్రదర్శన పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి



శ్రీకాకుళం: రాగూర్ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలిస్తున్న డీఈవో పగడాలమ్మ



జి.సిగడాం: అద్వానంపేట ప్రాథమిక పాఠశాల్లో చిన్నారులతో ప్రయోగాలు చేయిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం అర్బన్: సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజు



లావేరు: గ్రంథాలయంలో సీవీ రామన్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల: ధర్మవరం గ్రంథాలయంలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



రణస్థలం: నెలివాడలో సైన్సు ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈఓ త్రినాథరావు

రెండుపూటలా పనిచేస్తే 'ఉపాధి' గిట్టుబాటు



ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

జి.సిగడాం: ఉపాధి పనుల నిర్వహణలో జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తోందని ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిరాజు అన్నారు. మంగళవారం వెంకయ్యపేట వద్ద జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022–23 ఆర్థిక సంవత్సరంలో 281 కోట్ల 39 లక్షల 99 వేలతో ఉపాధి పనులు చేపట్టామన్నారు. 6 లక్షల 19 వేల మందికి ఉపాధి పని కల్పించామని చెప్పారు. నెలాఖరులోగా శతశాతం పనులు పూర్తి చేస్తామన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.584 కోట్లతో ఉపాధి పనుల నిర్వహణకు ప్రభుత్వానికి ప్రణాళికలు పంపామన్నారు. ప్రతి వేతనదారుడికి రూ.257 వేతనం వచ్చేలా రెండు పూటలా పనిచేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఈసీ గేదెల పురుషోత్తంనాయుడు, టీఏ సతీష్, ఎఫ్ఏ ధనుంజయరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం



విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్లు అందజేస్తున్న నగర కమిషనర్ ఓబులేసు

శ్రీకాకుళం అర్బన్: నిరుపేదలకు సేవలందించడంలో అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ ఎం.ఉషారాజు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు భోజనం ప్లేట్లు, పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొప్పగొప్ప వాళ్లందరూ అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన వారేనని, చదువుపై విద్యార్థులు దృష్టి సారిస్తే పేదరికాన్ని రూపు మాపవచ్చన్నారు. మున్సిపల్ కమిషన్ చల్లా ఓబులేష్ మాట్లాడుతూ అనేక విధాలుగా పేదలకు సహాయం అందిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నగరానికి వరం లాంటిదన్నారు. అనంతరం బీఎస్ఎన్ఎల్ ఇంజినీర్ బాలగంగాధర్, వ్యాపరవేత్త బ్రహ్మాజీ సంస్థలో సభ్యులుగా చేరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం అధ్యక్షుడు కేఎస్ఎస్‌వీ ప్రసాద్, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ ఉప్పలపాటి జానకీదేవి, దాట్ల శ్రీదేవి, జోనల్ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, మాజీ అధ్యక్షులు బాడాన దేవభూషణరావు, ఉపాధ్యక్షులు పొన్నాడ రవికుమార్, వి.జగన్నాథంనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదవతి, లక్ష్మణరావు, సెక్రటరీ ఆర్.శ్రీనివాసరావు, చింతాడ శిరీష, పాలిశెట్టి మధుబాబు, తర్లాడ అప్పలనాయుడు, చదువుల ఈశ్వరరావు, నటుకుల రేణుక, భారతి, సునీల్, గోపి, శిల్లా మణికంఠ పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



సరుబుజ్జిలి: వీరభద్రాపురంలో అమ్మవారి జాతరకు పోటెత్తిన జనం

మెళియాపుట్టి: హీరాపురంలో రేణుకా ఎల్లమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అరటి గెలలతో ఆలయాన్ని అలంకరించారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి కోళ్లు, మేకలతో మొక్కులు చెల్లించుకున్నారు. ముత్రాటలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన వైశ్య సంఘం సభ్యులు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎల్లమ్మ ఘటాలతో పురవీధుల్లో ఊరేగించారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని మిరియాపల్లి గ్రామంలోని సిర్ల ఎల్లమ్మ జాతరను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మిరియాపల్లి, లక్ష్మీనర్సుపేట, పెద్దకోట, బసవరాజుపేట, ధనుకువాడ, దబ్బపాడు, వాడవలస, తురకపేట, చింతలబడవంజ, శ్యామలాపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి సిర్ల ఎల్లమ్మను దర్శించుకున్నారు.

హిరమండలం: పెరికి వీధిలో గల సిర్లి పోతన్న, ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ఉదయం నుంచే భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన జోగి (బియ్యాన్ని) ఎల్లమ్మ సన్నిధిలో సమర్పించారు. విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి.



మెళియాపుట్టి:హీరాపురంలోని ఎల్లమ్మ గుడిలో వేలాడదీసిన అరటిగెలలు

సరుబుజ్జిలి: రభద్రాపురంలో గల రేణుకా ఎల్లమ్మ (సిర్లి పోతన్న) జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. సన్నిధానంలో ఉన్న పుట్టకు పూజలు చేసి తదుపరి భక్తులను అమ్మవారి దర్శనం కోసం ప్రవేశం కల్పించారు.

7న జిల్లా స్థాయి బల ప్రదర్శన పోటీలు

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామంలో మార్చి 7న జిల్లా స్థాయి బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. గ్రామంలో గల త్రినాథస్వామి ఆలయ 66వ వార్షికోత్సవం పురస్కరించుకుని గ్రామానికి చెందిన ఇప్పిలి గణపతిరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఈ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీల్లో బంపర్లు ఎత్తడం, సంగిడి, విసురుగుండు పోటీలుంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9502382777 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సస్యరక్షణతో నారు సంరక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

సరుబుజ్జిలి: సస్యరక్షణ చర్యలతో వరినారుకు ఎటువంటి చీడపీడలు సోకకుండా కాపాడవచ్చునని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. మండలంలోని రొట్టవలస గ్రామంలో మంగళవారం సస్యరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సూర్యానారాయణ, ధనరాజు, అహమ్మ ద్, సుధాకర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పాతపట్నం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. పాతపట్నంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని, పాతపట్నంలో రెండు (5, 6) పోలింగ్ కేంద్రాలు ఒకేచోట కేటాయించామన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. శాంతిభద్రతల విషయమై సీఐ ఎం.వినోద్‌బాబును అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కె.రవిచంద్ర, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు, డీటీ బి.ప్రసాద్, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రామశేషు ఆశయాలను కొనసాగిద్దాం



రక్తదాతలతో ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: దివంగత నాయకుడు బరాటం రామశేషు ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం రామశేషు జయంతి సందర్భంగా స్థానిక పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ రామశేషు ఉన్నతమైన భావాలతో ఉండేవారన్నారు. ఆయన లక్ష్యాలు, ఆశయాలను నెరవేర్చేందుకు శ్రీకూర్మం యువకులు, మిత్రమండలి కృషిచేయాలన్నారు. రామశేషు విగ్రహాన్ని శ్రీకూర్మంలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం 112 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, ఎంపీపీ గొండు రఘురామ్, గొండు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ అంధవరపు బాలకృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, పీస గోపి, మార్పు పృథ్వీరాజ్, యాళ్ల నారాయణమూర్తి, కొయ్యాన నాగభూషణం, కోట రామారావు, ఊట అప్పలనాయుడు, మనెమ్మ, పల్ల రాధ, పల్ల శ్రీనివాసరావు, డబ్బీరు వాసు, అనుపోజు నాగరాజు, కోటి, రాణా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ గురుకులంలో యువ టూరిజం క్లబ్



విద్యార్థులతో నిర్వాహకులు

శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గురుకులంలో మంగళవారం టూరిజం అధికారి నారాయణరావు, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ వెంకట్ ఉజ్వల్ కలిసి యువ టూరిజం క్లబ్ ప్రారంభించారు. 30 మంది విద్యార్థులతో ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలోని టూరిజం ప్రాంతాల ప్రాముఖ్యతను జిల్లా వాసులకు తెలియజేసేలా వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు నారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యశోదలక్ష్మీ, గీతాశ్రీకాంత్, జగన్నాథరావు, మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న నారాయణరావు

పాతపట్నం: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిల్లారి నారాయణరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం మార్చి ఒకటవ తేదీన శ్రీకాకుళంలో జరుగుతుందని, దీనిని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకావాలని, ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఏఓ కె.అప్పలనాయుడు, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, సెక్రటరీలు పాల్గొన్నారు.

పన్నుల వసూలులో డీలా!

- పూర్తిస్థాయిలో దృష్టి సారించని వైనం
- ముంచుకొస్తున్న గడువు

ఎచ్చెర్ల : పల్లెలైనా, పట్టణాలైనా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా కావాల్సినవి నిధులే. వీటిని కొంత ప్రభుత్వం అందిస్తే, మిగిలినవి పన్నుల రూపేణా స్థానికుల నుంచి వసూలు చేస్తారు. ఇంటి పన్ను, కుళాయి పన్ను, లైబ్రరీ, సెస్ ఇలా వచ్చే ఆదాయమే గ్రామాల అభివృద్ధికి ఊతమై నిలుస్తాయి. ఎచ్చెర్ల మండలంలో ఈ పన్నుల వసూలు మందకొడిగా సాగుతోంది.

పన్నులతోనే అభివృద్ధి..

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం, నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి చేయడంతో పాటు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రజాసమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులకు తోడుగా గ్రామ పంచాయతీల్లో పన్నులు, పన్నేతర రాబడులపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తే పంచాయతీల ఖాతాల్లో నిధులు జమయ్యే అవకాశాలు పెరుగుతాయి. క్షేత్ర స్థాయి సిబ్బంది, పాలకవర్గాలు పన్నుల వసూళ్లపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టకపోవడంతో తక్కువ మొత్తంలోనే వసూలవుతున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం మరో నెల రోజుల్లో ముగియనుండటంతో వసూళ్ల ప్రక్రియ మరింత పుంజుకోవాల్సిన అవసరం ఉంది.



ఎచ్చెర్ల సచివాలయం

వసూలైంది 44 శాతమే..

ఎచ్చెర్ల మండలంలోని 26 పంచాయతీల్లో ఈ ఏడాది పాత బకాయిలతో కలిపి వసూలు కావాల్సిన పన్నుల డిమాండ్ రూ.98 లక్షల 62 వేల 112 కాగా ఇప్పటివరకూ వసూలు చేసింది రూ.44 లక్షల 53 వేల 463 మాత్రమే. ఇక పన్నేతర వసూళ్ల డిమాండ్ రూ. 55 వేల 70 కాగా రూ. 20 వేల 750 మాత్రమే వసూలైంది.

వేగవంతం చేశాం



ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేశాం. రానున్న పదిహేను రోజుల్లో శతశాతం పూర్తిచేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సంయుక్తంగా పన్నుల వసూలుపై దృష్టి సారించాలి.

– ఈశ్వరమ్మ, పంచాయతీ విస్తరణాధికారి, ఈశ్వరమ్మ